ఆదివారం

ప్రజాశక్తి

జనవరి 13, 2002

లోపలిపేజీలో

కులాతీత

వివాహ వేదిక

కులాతీత వివాహవేదిక

వధువు కావలెను

✡ 33/5'.3"/ఎరుపు/టెక్నికల్ విద్య/ప్రైవేట్ జాబ్/ఆదాయం-మూడు వేలు/7 లక్షల ఆస్తి గల కృష్ణా జిల్లా వరునికి ట్రాన్స్‌ఫర్ చేసుకొనే వీలున్న ఉద్యోగం గల వధువు కావలెను. విడో/డైవోర్సీ వారయినా సంప్రదించవచ్చు. బాక్స్ నెం : **114** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 26/5'.7"/మీడియం/ఎంఎ/లెక్చరర్-ఆదాయం 6వేలు/ గుంటూరు జిల్లా వరునికి 25 ఏళ్ళలోపు వయస్సు/5'.3"/డిగ్రీ లేదా పి.జి./ఉద్యోగం ఆదాయం కలిగిన/ ఏ జిల్లానుండైనా వధువు కావలెను. బాక్స్ నెం : **115** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 40/5.'1"/చామనఛాయ/ఎంఎ బిఎల్ఐసి/లైబ్రేరియన్-ఆదాయం నెలకు రు. 8వేలు/ అభ్యుదయవాది అయిన విజయనగరం జిల్లా వరునికి తగిన వధువు కావలెను. బాక్స్ నెం : **116** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 31/5'.1"/మీడియం/సైన్స్ గ్రాడ్యుయేట్/బిజినెస్-నెలకు 3వేల ఆదాయం/చిత్తూరు జిల్లా వరునికి 25/కనీసం 5 అడుగుల ఎత్తు/ మీడియం ఫెయిర్/ఇంటర్ డిగ్రీ చదివి/ చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన వధువు కావలెను. బాక్స్ నెం : **117** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 27/5'.4"/చామనఛాయ/ఇంటర్/సోషల్‌వర్క్/వరంగల్ జిల్లా వరునికి 20-24 వయస్సు/5.'4"లోపు ఎత్తు/ఇంటర్ లేదా ఎస్ఎస్‌సి/ ఉద్యోగం ఉన్నా లేకపోయిన ఫరవాలేని ఏ జిల్లానుండైనా ప్రజాసేవపై ఆసక్తిగల వధువు కావలెను. బాక్స్‌నెం : **118** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 27/5'.10"/బిఎస్సీ-పిజిడిసిఎ/అందమైనవ్యక్తి/కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్/ఆదాయం-3వేలు/5 లక్షల స్థిరాస్తి, స్వంత ఇల్లు గల కృష్ణా జిల్లా వరునికి 20-25/5'.5"/అందగత్తె/ఏదేనీ డిగ్రీ/ఉద్యోగం లేకున్నా/కృష్ణా జిల్లా నుండి వధువు కావలెను. బాక్స్ నెం : **119** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 27/5'10"/వెరీ ఫెయిర్/డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్/సైట్ ఇంజనీర్-ఆదాయం నెలకు 6వేలు/ హైదరాబాద్ జిల్లా వరునికి 26లోపు/5'.2"-5'.4"/వెరీ ఫెయిర్/డిగ్రీ చదివిన ఏ జిల్లా నుండైనా వధువు కావలెను. బాక్స్ నెం : **121** కేరాఫ్ ప్రజాశక్తి.

✡ 46/5'.5"/ఫెయిర్/ఎం.ఎ/తెలుగుపండిట్-ఆదాయం సంవత్సరానికి 96వేలు/మెదక్ జిల్లా వరునికి 35/5'.5"/టీచర్ లేదా ఇంజనీర్ లేదా డాక్టర్/తూర్పు పశ్చిమ గోదావరులు, మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి వధువు కావలెను. బాక్స్ నెం : **122** కేరాఫ్ ప్రజాశక్తి.

వివాహ వేదిక కూపన్

ప్రజాశక్తి

వధువు/వరుడు కావలెను

వయస్సు : ....

చదువు : ....

ఎత్తు /ఛాయ: ....

ఉద్యోగం : ....

జిల్లా : ....

ఇతరములు : ....

....

గల వధువు/వరునికి......

వయస్సు : ....

చదువు : ....

ఎత్తు/ఛాయ: ....

ఉద్యోగం : ....

జిల్లా : ....

ఇతరములు : ....

....గల కుల, మత ప్రసక్తిలేని వారు కావలెను.

బాక్స్‌నెంబర్:

ఇచ్చిన వారి సంతకం | పూర్తి చిరునామా :

నోట్ : ఈ శీర్షికలో వివరాల ప్రచురణ ఉచితం. ఈ కూపన్‌ను మాత్రమే ఉపయోగించాలి. రు. 8 స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్ జత చేయాలి.

వివాహవేదిక, ప్రజాశక్తి కార్యాలయం, 1-1-298/4, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

వరుడు కావలెను

❋ 20/ 5'.2"/ఎరుపు/ చాలా అందగత్తె/ 3వ తరగతి/ ఆయా-ఆదాయం రూ.1000/ తూర్పు గోదావరి జిల్లా వధువుకి 20 /5'.4"/ఎస్ఎస్‌సి/ ఆర్‌టిసి కండక్టర్ లేదా డ్రైవర్ లేదా 3 నుండి ఆరువేల వరకు ఆదాయం వచ్చే ప్రైవేట్ ఉద్యోగి/ రెండవ వివాహం వారైననూ/ తూర్పుగోదావరి జిల్లానుండి కావలెను. బాక్స్ నెం :**140** కేరాఫ్ ప్రజాశక్తి.

వాడినా బెల్లడోనా 200 పిల్స్ వాడడం మంచిది. ఇది ఇతర మందుల పనిలో సహాయ పడుతుంది. వైద్య విధానంలో ఏమందు వాడినా బెల్లడోనా 200 పిల్స్ రోజుకు ఒకసారి 10 రోజులు వాడండి. జ్వరం, పడిశం ఉన్నప్పుడు రోజుకు మూడు సార్లు తగ్గే వరకు ఇతర మందులతో బాటు వాడండి. బెల్లడోనా అతి స్వల్ప కాలిక ప్రభావం కలిగింది. తీక్షణతను తగ్గించి, రోగ నిరోధానికి, నివారణకు తోడ్పడగలదు.

చికిత్స

బెల్లడోనా 200 మెదడువాపు వ్యాధికి సరైన మందు. వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స మొదలు పెట్టాలి. వ్యాధి నిర్ధారణకు సరియైన విచిత్ర లక్షణాలు ఏమంటే తల వెనుక భాగంలో వచ్చే తలనొప్పితో చూపు కన్పించదు, స్పృహ వుండదు. మూసుకున్న కనురెప్పలు తెరిస్తే నల్లగుడ్డు కన్పించదు. మూత్రం, మలం రాదు. కళ్ళు తిరిగి మెడలు వెనక్కి లాగడం వుంటుంది. ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే బెల్లడోనా 200 ఐదు గోళీలు ఒక దోసుగా, గంటకు ఒక దోసు చొప్పున నోటిలో వేయాలి. నోటిలో వేస్తే చప్పరించే వీలు లేకపోతే అరలీటరు కాచి చల్లార్చిన నీటిలో 50 గోళీలు బెల్లడోనా 200 పిల్స్ వేసి కరిగించి గంటకు ఒక టీ స్పూను చొప్పున నోటిలో పోయాలి. బెల్లడోనా 200తో బాటు కాల్కేరియా ఫాస్ 6ఎక్స్ 20 గ్రా॥ బిళ్ళలు, నెట్రమ్ సల్ఫ్ 6ఎక్స్ 20 గ్రా॥ బిళ్ళలు ఒక లీటరు కాచి చల్లార్చిన నీటిలో వేసి కరుగు వరకు దొర్లించాలి. ఈ మందు నీటిని 10 నిమిషాలకు ఒక టీస్పూను చొప్పున నోటిలో పోస్తూ ఉండాలి. ఇలా రోగి మూత్రము పోసే వరకు వాడాలి. మూత్రము పోసిన తరువాత బెల్లడోనా 200 ఆపాలి. నెట్రంసల్ఫ్ 6ఎక్స్ ఆపాలి. రోగి మూత్రము పోయగానే అన్ని అవయవాలు అదుపులోకి వస్తాయి. మామూలు మనిషిగా ఉంటాడు. ఏ అవయవ లోపము ఉండదు. జీవితంలో మరలా రాదు. మూత్రము పోసిన తరువాత 15 రోజుల వరకు కాల్కేరియా ఫాస్ 6ఎక్స్ రోజుకు 3సార్లు, ప్రతీసారి మూడు గోళీలు చొప్పున వాడించాలి. ఇలా 100 గ్రా॥ బిళ్ళలు వాడిస్తే మంచిది. మధ్యలో సెలైన పెట్టడం, గ్లూకోజ్ ఇవ్వడం మంచిదే. ఎంతకాలం నుండి కోమాలో వున్న బెల్లడోనా 200 గంటకు 5 పిల్స్ చొప్పున కోమాలో నుండి బయటకు వచ్చే వరకు నోటిలో వేయాలి. గోళీలు నోటిలో పడితే చాలు అవి పని చేస్తూనే వుంటాయి. పైన చెప్పిన లక్షణాలలో ఏ ఒక్కటి ఉన్నా బెల్లడోనా 200 వాడవచ్చు. మధ్యమధ్యలో గ్లూకోజ్ , కొబ్బరి నీరు ఎంత తాగిస్తే అంత మంచిది. రోగి ఎన్ని రోజులు కోమాలో ఉన్నా నీరసించదు. బెల్లడోనా 200 యొక్క సహజ గుణం తీవ్రతను తగ్గించడం. బెల్లడోనా 200 వాడుతున్నంత కాలం ప్రాణహాని ఉండదు. బెల్లడోనా 200 ఏ ఇతర మందులతోనైనా వాడవచ్చు. వర్షాకాలం – శీతాకాలం మధ్యలో వచ్చే అన్ని జ్వరాలకు ఇతర మందులతో బాటు అప్పుడప్పుడు బెల్లడోన 200 వేయడం మంచిది. జ్వరం తొందరగా తగ్గడానికి సహాయపడుతుంది. ద్రవాహారమే వాడాలి.

ఇది ప్రబలకుండా ఉండాలంటే ...

ఇది ప్రబలకుండా ఉండాలంటే పట్టణంలోగానీ, పల్లె ప్రాంతంలోగాని బెల్లడోన 200 వాడించే ప్రయత్నం చేయాలి. వానాకాలం ఆరంభం నుండి శీతాకాలం వెళ్ళేవరకు వారానికి ఒక దోసు, ఆరు మాసాల వయస్సు నుండి 14 సంవత్సరాల లోపు పిల్లల వరకు వాడించాలి. సీజను మొదలు కాగానే ప్రభుత్వం పత్రికలలో ప్రకటనలు ఇవ్వాలి. ప్రజలను జాగ్రత్తం చేయాలి. ప్రస్తుతం ఎలాగైతే పోలియో చుక్కలు ఉద్యమంగా వాడిస్తున్నామో, మెదడువాపు ప్రివెంటీవ్ మెడిసన్ బెల్లడోనా 200ను అలాగే వాడించాలి. మహిళలు జాగ్రత్తమైతే మంచి ఫలితాలను పొందగలము. కాల్షియం కలిగిన ఆహారాన్ని అధికంగా వాడించాలి. మహిళలు జాగ్రత్తమైతే మంచి ఫలితాలను పొందగలము. కాల్షియం కలిగిన ఆహారాన్ని అధికంగా వాడించాలని,కాల్కేరియా ఫాస్ 6ఎక్స్ 20 గ్రాముల నుండి 100 గ్రాముల వరకు రోజుకు మూడు పూటలు, పూటకు మూడు బిళ్ళల చొప్పున ఇవ్వాలని తల్లిదండ్రులకు తెలియజేయాలి. కేవలం మెడికల్ డిపార్ట్‌మెంట్, ప్రభుత్వమే కాకుండా ప్రజల్లో ప్రచారం చేసి, దీని నిర్మూలనకు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని కోరుతున్నాము.

వెన్ను తొలగితే ఆధునిక శస్త్రచికిత్స

మైక్రోడిస్కెక్టమీ



డాక్టర్ ధర్మపురి శివకుమార్
న్యూరో శస్త్రచికిత్సా నిపుణులు

వెన్నుపూస తొలగడం (డిస్క్ ప్రొలాప్స్) అంటే ఏమిటి?

వెన్నెముకలో 33 వర్‌టెబ్రేలు అను ఎముకలు ఒక దానిపై ఒకటి పేర్చబడి వుంటాయి. ఈ ఎముకల మధ్యలో మెత్తటి పదార్థంతో చేయబడిన డిస్క్ వుంటుంది. ఈ డిస్క్‌లోని కొంతభాగం వెన్నెముకలోని భాగంలోనికి జారడం వలన వెన్నుపూస నుండి వచ్చిన నరాలపైబడి ఒత్తిడి వుంటుంది. దీనినే డిస్క్ ప్రొలాప్స్ అంటారు.

వెన్నుపూస ఎందుకు తొలుగుతుంది?

లంబార్ స్పెయిన్ (నడుమ భాగంలోని వెన్నుపూస) మొత్తం శరీరం బరువును మోస్తుంది. సాధారణంగా వయస్సుతో వచ్చిన మార్పుతో వెన్నుపూస అరుగుతుంది. దీనివలన ఒక్కొక్కసారి చిన్న పనులు చేసినప్పటికీ వెన్నుపూస తొలుగుతుంది. కొన్ని సందర్భాలలో ప్రమాదవశాత్తు వెన్నుపూసకు దెబ్బ తగలినపుడు వెన్నుపూస తొలగడం జరుగుతుంది. బరువులెత్తడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చు.

వెన్నుపూస తొలగిన వారిలో లక్షణాలు ఏమిటి ?

వెన్ను క్రింది భాగంలో నొప్పి రావడం, కాళ్ళ బలహీనత, కాళ్ళు తిమ్మిర్లు మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. అరుదుగా మలమూత్ర విసర్జనలలో ఇబ్బందులు కలగవచ్చు.

ఈ వ్యాధి నిర్ణయం ఎలా చేస్తారు ?

ఎక్కువ సందర్భాలలో ఇచ్చే వర్ణనను బట్టి, పరీక్ష చేయడం ద్వారా, వ్యాధి నిర్ణయం చేయడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో వెన్నుపూస ఎక్సరే, ఎం.ఆర్.ఐ., స్కాన్, మైలోగామ్ వంటిపరీక్షలు అవసరమవుతాయి. ఏ పరీక్ష చేయాలి. ఏ భాగానికి చేయాలనే విషయం నిపుణులు నిర్ణయించడం జరుగుతుంది.

డిస్క్ ప్రొలాప్స్‌కి ఏఏ వైద్య విధానాలు వున్నాయి ?

ఈ వ్యాధికి వివిధ రకాల వైద్య పద్ధతులు వున్నాయి. కొంతమందిలో విశ్రాంతి మాత్రమే ఉపశమనానికి అవసరం. కొందరికి నొప్పిని తగ్గించే మందులను వాడటం ద్వారా ఉపశమనం కల్గించవచ్చు. మరికొందరిలో సులువైన వ్యాయామం అవసరం కావచ్చు. కొందరిలో శస్త్ర చికిత్స తప్పనిసరి. నొక్కుకుపోతున్న నరంపై ఒత్తిడి తొలగితే కాని నొప్పి తగ్గకపోవచ్చు. ఈ ఒత్తిడిని తగ్గించడానికి శస్త్రచికిత్స అవసరం అవుతుంది. లంబార్ మైక్రోడిసెక్టమీ అనే శస్త్రచికిత్సావిధానం పాత పద్ధతులైన (లామినెక్టమీ) బదులు ఇప్పుడు చేయబడుతుంది.

శస్త్రచికిత్స ఎప్పుడు చేయాలి ?

కాళ్ళ బలహీనత వలన రోజువారీ కార్యక్రమాలకు అంతరాయం కలిగినపుడు, మందులు సక్రమంగా వాడినప్పటికీ నొప్పి తగ్గనప్పుడు, మలమూత్ర విసర్జనలలో సమస్యలు తలెత్తినప్పుడు శస్త్రచికిత్స చేయాలి.

పాత పద్ధతి అయిన వెన్నుపూస సర్జరీ లామినెక్టమీ కంటే మైక్రో డిస్కెక్టమీ ఎందుకు చేయాలి? దీని వలన ఉపయోగాలేమిటి ?

లామినెక్టమీలో వెన్నెముక పై భాగం మొత్తాన్ని తొలగించడం జరుగుతుంది. ఇది వెన్నెముక నిలకడకు (మన్నికకు) మంచిది కాదు. అందువలనే సాధారణంగా ఉపయోగించబడిన లామినెక్టమీ ఈ రోజుల్లో అరుదుగా మాత్రమే చేయవలసి వస్తుంది. మైక్రో డిస్కెక్టమీ అనే శస్త్ర చికిత్సను సర్జికల్ మైక్రోస్కోపును ఉపయోగించి మినిమల్లీ ఇన్‌వేజివ్ (అవసరమైన మేర) ఆపరేషన్‌తో చిన్నపాటి ఇన్‌సిషన్ (కోతతో) నరాన్ని నొక్కుతున్న డిస్క్ భాగాన్ని మాత్రమే దీనిలో తొలగిస్తారు. దీని వలన ఆపరేషన్ నుండి త్వరగా కోలుకోవడం, త్వరగా ఇంటికి వెళ్ళడం జరుగుతుంది. ఈ ఆపరేషన్ వలన అవసరమైన దానికంటే ఎక్కువ భాగం తీయవలసిన అవసరం వుండదు.

డాక్టర్ సలహాల కోసం ప్రశ్నలు పంపండి

ఆదివారం అనుబంధంలో పాఠకుల నుంచి ఆరోగ్య సమస్యలపై ప్రశ్నలు ఆహ్వానిస్తున్నాం. మీ సమస్యలకు నిపుణులైన వైద్యులు పరిష్కారాలు సూచిస్తారు. ప్రశ్నలు సూటిగా, సాధ్యమైనంత క్లుప్తంగా ఉండాలి.

ప్రశ్నలు పంపవలసిన చిరునామా:

సంపాదకులు, ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, అశోక్ నగర్,
హైదరాబాద్-500 020

నిర్ణయాలన్నీ మనవే...

అంపశయ్య నవీన్

“ఏమండీ పుల్లారావుగారూ! చాలా విచారంగా కనిపిస్తున్నారేమిటి?” అన్నాను మా పక్కింటి పుల్లారావుతో

“ఏమిటోనండీ! జీవితం చాలా అయోమయంగా, అగమ్యగోచరంగా కనిపిస్తున్నది..... ఈ కొత్త సంవత్సరంలోనన్నా ఈ జీవితమేమన్నా బాగుపడ్తుందేమో చూడాలి” అన్నాడు పుల్లారావు.

“ఏమైందిప్పుడు?”

“మా అల్లుడొకడు చాలా సమస్యలు సృష్టిస్తున్నాడండీ”

“మీ అల్లుళ్ళందరూ అమెరికాలోనే వున్నారు కదా! సమస్యలు సృష్టించే అల్లుళ్ళెవరున్నారు మీకు?”

“అందరికంటె చిన్నల్లుడు.. మా చిన్నమ్మాయినిచ్చాం... పెద్దగా క్వాలిఫికేషన్లేమీ లేకున్నా మా ఇద్దరమ్మాయిలు అమెరికాలో సెటిలయ్యారు గదా అని ఇతన్ని కూడా అమెరికా పంపించాం. అక్కడ కొంతకాలం యేవో చిన్న చిన్న జాబ్స్ చేస్తూ కాలం గడిపాడు.. మా మిగతా ఇద్దరల్లుళ్లేమో చాలా పెద్ద జాబ్స్‌లో ఉన్నారాయె.... తానేమో చాలా చిన్న జాబ్‌లో... అదీ ఇక్కడయితే మన లాంటి వాళ్ళెవరూ చెయ్యడానికంగీకరించని జాబ్... పెట్రోల్ బంక్స్‌లో పెట్రోలు పోయడం... హోటళ్ళలో ప్లేట్స్ శుభ్రం చెయ్యడం లాంటి జాబ్‌లాంటిదనుకోండి... ఇలాంటి జాబ్స్ చేస్తూ, తన తోడల్లుళ్ళతో పోల్చుకుంటూ చాలా ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌కు లోనయ్యాడు... దాంతో బాగా తాగుడుకు అలవాటు పడ్డాడు. ఓ సంవత్సరంక్రితమే ఇక అమెరికాలో ఉండలేడని మేమే అతన్నిక్కడకు రప్పించాం... ఇక్కడకొచ్చినప్పట్నించీ అతని పరిస్థితి ఇంకా అధ్వానమైపోయింది. ఏ పనీ చెయ్యడు... తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు మొత్తం అమ్మేశాడు... ఎప్పుడూ ఇదారుగురు దోస్తుల్ని వెంటేసుకోవడం... తాగడం... పేకాట ఆడడం... ఇదే పని... మా అమ్మాయి తాగుడు మానెయ్యమని చెబితే దాన్ని నోటికొచ్చినట్లల్లా తిట్టడం... అతడలా తాగుబోతుగా మారడానికి మాఅమ్మాయే కారణమట.. మీ ఇద్దరక్కలకేమో మీ నాన్న బాగా కట్నమిచ్చి అల్లుళ్ళను అమెరికాకు పంపించాడు... నాకేమో చాలా అన్యాయం చేశాడు అంటాట్ట... బాగా డబ్బుందని మీ నాన్న మీ అక్కల్ని, ఆ అల్లుళ్ళని చాలా ప్రేమగా చూస్తాడు... నాకు డబ్బు లేదని నన్ను ఎందుకూ కొరగానివాడిలా చూస్తాడు అంటాట్ట... అసలు నేను నిన్ను పెళ్ళి చేసుకునే వాణ్ణే కాదు... మీ ఫ్యామిలీ మెంబర్సందరూ అమెరికాలో ఉన్నారు కాబట్టి మీరు నన్ను కూడా అమెరికాకు పంపించి నాకో పెద్దజాబ్ యిప్పిస్తారనే నువ్వు నాకు నచ్చకపోయినా, నువ్వు పెద్ద అందగత్తెవు కాకపోయినా నిన్ను చేసుకున్నానంటాట్ట... మీ నాన్న నన్నేదో ఉద్ధరిస్తాడని నిన్ను చేసుకున్నాను గానీ లేకపోతే ఎంతో అందంగా ఉండే మా మేనమామ కూతుర్ని చేసుకునేవాన్ని అంటాట్ట.... ఇలా అతడు మా మీద, మా అల్లుళ్ళ మీద, నా కూతుళ్ళ మీద విపరీతమైన కసిని పెంచుకున్నాడు. ఆ కసితో ఇరవై నాల్గు గంటలు తాగడం, పేకాడటం... మా అమ్మాయేమో ఎప్పుడూ ఏడుస్తూ కూర్చోవడం... అతడప్పుడప్పుడూ బాగా తాగి దాన్ని కొడ్తున్నాడట కూడా... అమెరికా నుండి వచ్చినప్పట్నించీ నన్ను మీ వాళ్ళు బలవంతంగా అమెరికా నుండి రప్పించారు. నేను అమెరికాలో ఏదో పెద్ద జాబ్ చేస్తున్నాననుకొని ఇక్కడి మా బంధువులంతా నన్నెంతో గొప్పగా చూసేవాళ్ళు... మా అమ్మనూ, నాన్ననూ, చెల్లెళ్ళనూ ఎంతో గౌరవించే వాళ్ళు... మా వాళ్ళుకూడా మా వాడు అమెరికాలో ఉన్నాడని గొప్పగా చెప్పుకునే వాళ్ళు... నేనిక్కడకు వచ్చెయ్యడంతో నన్నూ, మా వాళ్ళనూ ఎంతో గొప్పగా చూసిన వాళ్ళంతా ఇప్పుడు చీదరించుకుంటున్నారు. అప్పుడు మా వాళ్ళు ఎవర్ని అప్పడిగినా వెంటనే ఇచ్చేవాళ్ళు... నేనిక్కడకు వచ్చెయ్యడంతో మా వాళ్ళకిప్పుడు అప్పు పుట్టకుండా అయిపోయిందంటాట్ట.. ఇలా అతని కష్టాలకూ, సమస్యలకూ అన్నిటికీ మేమే కారణమనుకుంటూ మా అమ్మాయిని ఎంత ఏడిపించాలో అంత ఏడిపిస్తున్నాడు. మా అమ్మాయి ఎంత ఏడిస్తే అంత సంతోషిస్తున్నాడు.... బాగా అయింది... నువ్వట్లా ఏడవాల్సిందే... నువ్వెంత ఏడిస్తే నాకసి అంత తీరుతుంది. అసలు నీ వల్లనే నా జీవితం ఇట్లా నాశనమైపోయింది... నిన్ను పెళ్ళి చేసుకున్నప్పట్నించే నా కష్టాలు ప్రారంభమయ్యాయి... అంతకు ముందు నేను హాయిగా ఉండేవాడిని.. నాకు పెద్దగా ఆశలుండేవి కావు... మేం మధ్యతరగతి వ్యవసాయదారులం.. మాకున్నంతలో వేం బతకాలనుకున్నాము... కానీ నిన్ను చేసుకోగానే నా ఆశలు పెరిగిపోయాయి. నువ్వునన్నో కోటీశ్వరుణ్ణి చేస్తావనుకున్నాను... అమెరికాకు తీసికెళ్ళి నా మీద డాలర్ల వర్షం కురిపిస్తావనుకున్నాను.. ఎయిర్ కండిషన్డ్ కార్లలో తిప్పుతావనుకున్నాను... ఆకాశ హర్మ్యాల్లో జీవించేలా చేస్తావనుకున్నాను... నా కలలన్నీ కల్లలైపోయాయి... కాబట్టి తాగుతున్నాను... పేకాడుతున్నాను... అలా నా బాధల్ని మరచిపోగల్గుతున్నాను.. ఈ తాగుడే లేకపోతే నేను ఆత్మహత్య చేసుకునే వాన్ని అంటాట్ట... ఈ సమస్యకు పరిష్కారమేమిటంటారు... అమెరికాలో వున్న నా పెద్ద కూతుళ్ళద్దరూ అతనికి విడాకులిచ్చేసి పీడా వదిలించుకోండి అంటున్నారు. నాకేమో మా అమ్మాయి విడాకులు తీసుకోవడం ఇష్టం లేదు. ఈ సమస్యకు పరిష్కారమేమిటంటారు” అన్నాడు పుల్లారావు. నేను కాస్సేపు ఆలోచించాను.

ఏ సమస్యకైనా పరిష్కారాన్ని ఆ సమస్య ఎదుర్కునే వాళ్ళే కనుక్కోవాలి. చాలామంది యువకులు ఈ రోజుల్లో భార్యల మీద చాలా ఆశలు పెట్టుకుంటున్నారు. పెళ్ళైతే భార్యల వల్ల తమ జీవితం నందనవనమై పోతుందనుకుంటున్నారు... ఈ రోజుల్లో కన్స్యూమరిజమ్... అంటే విలాస వస్తువుల వాడకం బాగా పెరిగిపోయింది. ఓ టూవీలర్, లేక ఫోర్ వీలర్, కలర్ టీ.వీ., సీ.డీ. ప్లేయర్, ఫ్రిజ్, డెకోలామ్ మంచాలు, ఫోమ్ బెడ్స్... ఇలాంటివన్నీ భార్యల వల్లనే సమకూరుతాయని చాలా మంది యువకులు అనుకుంటున్నారు. సమాజం కూడా వాళ్ళనలా అనుకునేలా, ఆశించేలా చేసింది. ఆడపిల్లల తల్లిదండ్రులుకూడా ఒకరిని చూసి ఒకరు అల్లుళ్ళకివన్నీ ఇవ్వడం పెళ్ళిలో ఒక భాగమన్నట్టుగా చేసేశారు – మీ చిన్నల్లుడు అందరిలా ఇవన్నీ ఆశించడమే కాకుండా అలా మీరాయన్ను అమెరికాకు కూడా పంపిస్తారని కలలుగన్నాడు. మీ పెద్దల్లుళ్ళతో సమానమైన విలాస జీవితం అతనిక్కూడా ఇస్తారని ఆశించాడు... అలాంటి జీవితం లభించకపోవడంతో విపరీతమైన ఫ్రస్ట్రేషన్‌కు లోనయ్యాడు... దాంతో మీరన్నట్టుగా అతనిలో ఇన్‌ఫీరియారిటి కాంప్లెక్స్ ఏర్పడింది.... పిచ్చిగా తాగడం ద్వారా మీ మీద పగతీర్చుకుంటున్నట్టుగా ఫీలవుతున్నాడు... వ్యక్తులకు తామేమిటో, తమ టాలెంటేమిటో, తమ పరిమితులేమిటో తెలియనప్పుడు ఈ సమస్యలేర్పడతాయి.. ఎవరో వస్తారని.. ముఖ్యంగా తమకు కాబోయే భార్యల ద్వారా తమకేమో లభిస్తుందని, తమ జీవితాలు పూర్తిగా మారిపోతాయని కలలుగంటున్నారు. సమాజంలో తమ చుట్టుపక్కల వాళ్ళకొందరి జీవితాలు పెండ్లికాగానే ఎలాంటి మార్పులకు లోనవుతున్నాయో చూడటంతో తమకు అలా జరగాలనుకుంటారు. ఈ గ్లోబలైజేషన్, ఈ కన్స్యూమరిజమ్ మొదలైనవి కూడా మన యువకుల మీద చాలా ప్రభావాన్ని కల్గిస్తున్నాయి – ఒకప్పుడు యువకుల్లో ఎన్నో ఆదర్శ భావాలుంటుండేవి. ఇప్పటి యువకుల్లో బాగా డబ్బు సంపాదించాలి... కార్లలో తిరగాలి... మేడల్లో ఉండాలి... ఎలాగైనా బైహుక్ ఆర్ కుక్... కన్స్యూమర్ గూడ్స్‌ని సమకూర్చుకోవాలన్న లక్ష్యం తప్ప ఉదాత్తమైన లక్ష్యాలేవీ కనిపించడం లేదు...” అన్నాన్నేను..

“మా అమ్మాయితో అతనికి విడాకులిప్పించేసి అతని పీడా వదిలించుకోమంటారా?”

‘ఆ నిర్ణయం మీ అమ్మాయి తీసుకోవాలి... మన తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రతీ విషయంలో జోక్యం చేసుకోవడం వల్ల కూడా ఇలాంటి సమస్యలొస్తున్నాయి. మన తల్లిదండ్రులు తమ పిల్లల్ని సరిగ్గా ఎదగనీయడం లేదు... వాళ్ళనెప్పుడూ పసిపిల్లలుగానే చూస్తూ వాళ్ళకు సంబంధించిన నిర్ణయాలన్నీ మనమే తీసుకుంటూ వాళ్ళ వ్యక్తిత్వాల్ని ఎదగకుండా చేస్తున్నాము” అన్నాన్నేను.

“అంతేనంటారా?” అంటూ పుల్లారావు లేచివెళ్ళిపోయాడు.

★

రంగులు వేయండి



కలంస్నేహం



పేరు : వరికుప్పల రాజు

వయస్సు : 11

చదువు : 6వ తరగతి

హాబీలు : క్రికెట్ ఆడటం

పూర్తి చిరునామా : కేరాఫ్ వి. నరసింహ, గ్రామం : సర్నేనిగూడెం, రామన్నపేట, నల్గొండ జిల్లా-508113

పేరు : గోకేడ సుబ్రహ్మణ్యం

వయస్సు : 10

హాబీలు : క్రికెట్ ఆడటం, పుస్తకాలు చదవడం

పూర్తి చిరునామా : సన్నాఫ్ గోకేడ వీరభద్రరావు, బంగారమ్మగుడి వీధి, పెద్దాపురం, తూర్పుగోదావరి జిల్లా

పేరు : షేక్ పీర్ అహ్మద్

వయస్సు : 11

చదువు : 5వ తరగతి

హాబీలు : కేరంబోర్డ్, చెస్ ఆడటం

పూర్తి చిరునామా : సన్నాఫ్ షేక్ దస్తగిరి, పో : కేసరపల్లి, మం : గన్నవరం, జిల్లా : కృష్ణా-521102

ఆహ్వానం

ప్రజాశక్తి 'హ్యాపీ బర్త్‌డే'

చిన్నారి చిత్రకారులు

కె. దిలీప్‌కుమార్, 2వ తరగతి
పాలవలస, శ్రీకాకుళం జిల్లా

పి. భాను, 7వ తరగతి
నాగార్జున హైస్కూల్, హైదరాబాద్

పి. సందీప్, 10వ తరగతి
సెయింట్ జోసఫ్ స్కూల్, విజయనగరం



ఎస్. రామకృష్ణ,
పుత్తూరు, పుసుగూడెం

అగ్గగ్గ.. గ్గ..అగ్గి.. (యూజర్) ఫైర్..

రుక్మిణి

రంగప్ప గిల్టు జిగినీ గొలుసు తాలూకు చోరీ కేసు గజిబిజిలో ఇరుక్కుని, జైలు యూజరు ఛార్జీల మతలబుల మంటల్లో యిరుక్కుని నానా గందరగోళం పడిపోతున్న సమయంలోనే ఎవరికీ ముందస్తు కబుర్లేకుండా వాడి తాటాకుల ఇల్లనబడు పాకకు కాస్తా నిప్పంటుకుంది. ఫెళఫెళమని మంటలకేమీ నియంత్రణ చట్టాలింకా లేవుకాబట్టి వాటంతటవే విరుచుకు పడ్డాయి.

కట్టుబట్టా, పిల్లాజెల్లల్తో లబలబలాడుకుంటూ రంగప్ప భార్య బజార్నపడి మంటలవంకే చోద్యం చూస్తూ కాలూ, చెయ్యీ ఆడక - నోటికి మాత్రం భారీగానే పని కల్పించింది.

ఆ హడావిడికి పక్క పెంకుటింటివాళ్ళూ.. పాకలు.. గుడిసెలవాండ్లు వీధుల్లోకి ఆదరాబాదరాగా అరుచుకుంటూ వచ్చి పడ్డారు. మంటల దెబ్బ ఆ అర్ధరాత్రి తాత్కాలిక సౌకర్యంగా.. వెచ్చగానే అనిపించినా తాత్సారం చేస్తే తమ కొంపలు కూడా వెంటనే అంటుకునే ప్రమాదం తగలడింది కాబట్టి అందరూ లపలపమని తలో దిక్కు మంటలనార్పే ప్రయత్నంలో పడిపోయారు.

“అసలు మల్లేశా.. ఈ నిప్పు ఎట్లా అంటుకునుంటుందంటావ్?” యాద్గిరి బీడీ పీకి అపుడే అంటుకున్న రెండో ఇంటివంక పండ్లు నూరుతూ చూస్తూ అన్నాడు.

“నిప్పు కాబట్టే అంటుకుంటుంది - నిప్పు.. ఉప్పు కాదుగదా? అంటుకోదం.. కాలడం.. కాల్చడం దాని ధర్మం! అయితే ఒకటుందిలే మనంగానీ తగులుకుని ఆర్పి పారనూకితే - ఆరిపోద్ది - గట్ల నిలబడకపోతే గా బిందె అందుకోరాదూ..!” మల్లేశు యాద్గిరి మీద విరుచుకు పడ్డాడు.

ఆదామగా అందరూ చేతికందిన కుండలు.. బిందెలు.. లోటాలతో ఎక్కడెక్కడినుండో ఆదరా బాదరాగా నీళ్ళుతెచ్చి చిమ్ముతున్నారు. మంటలు తగ్గకపోగా పక్క గురప్ప ఇల్లుకూడా అంటుకుంది. మంటలు మిడిసి పడుతున్నాయి. వాడి ఇంటి పక్కనే కొట్టంలో పచ్చబాబు 'పని - పొక్లైను - బియ్యం' పథకం అంతా బందోబస్తుగా నిలవ వుండటంతో పచ్చబాబుకు అప్పటిగ్గాని కింద భాగాన సురుకంటినట్లయ్యింది. అప్పటిదాకా ఊరి మధ్యన మిద్దెమీది నుండి వినోదంగా ఈ 'వింత దహనం' చూస్తున్న పచ్చబాబు పంచె, బనీను బరబర సర్దుకుంటూ ఆగమేఘాల మీద వురికి వచ్చాడు.

“అరె.. అట్ల నిప్పంటుకుని ఇండ్లు, కొట్టాలు తగలబడిపోతుంటే మీరంతా ఏం జేస్తున్నార్రా.. బాగోతం చూస్తున్నారా.. భారతం వింటున్నారా? అరె.. స్వర్ణాంధ్రప్రదేశ్ కూడా ఇట్లా తగలబడిపోతే అట్లా మీరేమో మీసాలు పీక్కుంటూ.. లెక్కలేస్తున్నారా.. అరె చలికాగుతున్నార్ర!” ఆయన పంచె పీక్కుంటూ రంకెలేస్తున్నా ఎవరూ పట్టించుకోకుండా మంటల మీద నీళ్ళూ.. బురదా కుమ్మరించడంలో మునిగిపోయారు.

“వామ్మో.. వామ్మో!” గుండెలు బాదుకుంటూ జక్కులోడి భార్య శివతాండవం చేయడంతో సీను సీనంతా మారిపోయింది. “ఆ గురప్పగాడి పెండ్లాం డ్వాక్రా గ్రూపు.. వామ్మో!”. మరోసారి గుండెలు చరుచుకుంది. అయితే గురప్పగాడి పెండ్లాం డ్వాక్రా అయితే ఏంటి డ్రాకులా అయితే ఏంటి? ఈ మంటలకీ మహిళా గుంపుకీ లింకేమిటో అర్థంకాక జక్కులోడు తల బాదుకుని చిందులేశాడు.

“డ్వాక్రా గాసు... గ్యాసు...గ్యాసు బండ లోపలుంది! అది గాని 'ఢా'మ్మని పేలిందా మన ఊరు ఊరంతా గోవిందే!” గుండెలు చరుచుకుంటున్న జక్కులోడి భార్య కీలకమైన బాంబే పేల్చింది.

“ఓర్నీ.. డ్వాక్రా గుంపుకునా... పనీపాటల్లేక పోటీలకు టోపీలకు తగులుకుని ఊరు ఊర్నంతా ఆగం చేసి పారేస్తిరిగదరో దేవుడో.. గా గాసు సిలిండరు మనూరును పూరా మట్టిదిబ్బ జేస్తదిరో దేవుడా!” యాద్గిరి అగ్గగ్గలాడుతూ మండిపడుతూ మంటల్లోకి మరో ముగ్గుర్నేసుకుని ఉరకనే ఉరికాడు. జక్కులోడి పెండ్లాం.. యాద్గిరి చెల్లె అందరూ గుండెలవిసేలా హాహాకారాలు చేశారు.

పచ్చబాబుగారు గాసుబండ సంగతి వినంగానే పంచె ఊడిన సంగతి కూడా మరిచిపోయి ఆ గందరగోళంలోనే గంగప్పగాడ్నీ... వాడి పెండ్లాన్నీ.. దొరకబుచ్చుకుని బొక్కలిరగదన్నడానికీ... ఈ గాసు బండలు మన ఇంటావంటాలేని విచిత్రమనీ - అసలు సంగతి మరిచిపోయి అవి యిచ్చినవాడినీ... తెచ్చుకున్న వాళ్ళనూ పరమ కిరాతకంగా బూతులకు తగులుకున్నాడు. ఆ గెంతులలోనే బుర్ర పనిచేసి పక్క సందులో పబ్లిక్ ఫోనందుకుని 'అగ్నిమాపక కేంద్రా' నికి లపలప ఫోను కొట్టేశాడు.

గంగప్ప కొంప మంటల్లోంచి యాద్గిరి ఒక్కడే గాసుబండ ఎత్తుకు వచ్చి జనం మధ్యన 'లపుక్కున' పడేశాడు.

“అవునే అన్నా.. దాన్ని నింపెయ్యక ఆర్నెల్లాయె! చిలుం పట్టిపోతందని అటకమీద కెక్కించిన! దాన్ని నింపియ్యాల్నంటే మూడొందలు యాడ్నుంచి తేవాల్నే.. పనిపాటల్లేవాయె... పిడకలు.. పుల్లల్తోనే గంజి కాసుకుంటన్నం!” గంగప్ప భార్య లబలబలాడంగానే యాద్గిరి కాండ్రించి వుమ్మాడు!

అప్పటికే టణటణ గంట మోగించుకుంటూ 'అగ్ని దళం' వారి గుంపూ... వ్యానూ పైపులందుకుని నీళ్ళు చిమ్ముకుంటూ మంటలమీదికి పడిపోయారు. పచ్చబాబు తన గోదాం కొట్టాం చుట్టూ.. మీదా ఎడాఫెడా నీళ్ళూ బురదా కొట్టించుకునేటంతలో నీళ్ళు అయిపోవడంతో మంటలు మళ్ళీ రెచ్చిపోయినాయి. ఇది పనిగాదనుకుని ఊరి మంచినీటి టాంకు పైపుకు తగిలించి కిందామీదాబడి తెల్లవారుఝాము వరకు మంటలను మాత్రం ఆర్పిపారేశారు!

అప్పటికి మొత్తం రెండు పెంకుటిండ్లు... నాలుగ్గుడిసెలు మండిపోయి మొండిగోడలు మాత్రం మిగిల్నాయి!

* * *

పొద్దున్నే మొండిగోడల దగ్గిర నష్టం.. కష్టం గురించి లబోదిబోమని ఆలోచనలు అంచనాలు తయారుచేసుకుంటుంటే.. కాకి డ్రెస్సూ.. బూటూగీటూ.. టోపీలు తగిలించుకుని ఇద్దరు వచ్చి వాలిపడటంతో యాద్గిరి నోరు తెరిచి వాళ్ళవంక చూశాడు. వాళ్ళు రాత్రి నిప్పులనార్పడానికి గొట్టాలేసుకుని వచ్చిన వాండ్లాయిరి!

“రండిసారూ రండి.. బోలెడంత నష్టం... మల్ల కోలుకోలేని కష్టం వచ్చి పడింది సార్... మీ డిపార్ట్‌మెంటునుండి గీ ఇండ్లల్లోల్లందరికీ బొచ్చెలు... కంచాలు... దుప్పట్లు చెద్దర్లు ఏమైన ఇప్పిస్తె తెలుసుకుని గీ సలికాలంలో ముడుచుకుంటరు!” యాద్గిరి లౌక్యంగా లొటికెలేస్తూ వాళ్ళను హుషారు చేశాడు.

“బియ్యంగాకున్నా కుంచెడో.. అరకుంచెమో నూకలిప్పిస్తే గంజి కాచుకుని నాలుగు పూటలు నాకుతరు. ఏందో.. పనిపాటల్లేని వాండ్లం! అయినా గీ జలమ భూమిలో బాగంగనె ఇప్పించండి సారో!” జక్కులోడు వంతకు దరువందుకున్నాడుగానీ.. వాళ్ళు మాత్రం అదేమీ పట్టించుకోకుండా మొండి గోడలన్నీ కొలతలు కొలుచుకుని.. ఏవేవో లెక్కలేసి చివరికి ఓ పట్టీ రసీదు చేతికందించారు.

“ఇది మా డిపార్ట్‌మెంటు రాత్రి ఆగమేగాలమీద వచ్చి మంటల నార్పిన వివరం! ఇండ్ల కప్పుల వైశాల్యం... మంటల వేడేమో సెంటిగ్రేడు - రోమరు డిగ్రీల్లో లెక్కులు గట్టినం... మా 'మంటల నార్పే నిప్పు వ్యానుల' పని గంటలు లెక్క గట్టినం...డీజిలూ... అద్దె.. అంతా మొత్తం కలిపిన 'యూజరు' చార్జీల వివరం... వెంటనే ఇండ్లు కాలిన వాళ్ళందరూ ఆ పద్దు అందుకుని వాళ్ళందరూ ఖర్చు పంచుకుని చెల్లించాలె! లేకుంటే కుద్దంటే కుదర్దు. మీ మొండి గోడల్ని వెంటనే జప్తు చేయాల్సుంటుంది. ఇది చెంద్రబాబుగారి ఆర్డర్.. ఖబర్దార్!”

వీళ్ళందరూ నోళ్ళు వెళ్ళ బెట్టేంతలోనే వాళ్ళు పట్టీ - పద్దు చేతుల్లో పెట్టి మాయమైపోయారు.

“ఒరే...ఒరే.. మన రంగప్ప - గంగప్పల ఇండ్లను ఆర్పడానికి మన 'రక్షిత మంచినీటి' ట్యాంకు నుండి ముప్పయివేల గాలన్ల నీటిని వాడుకున్నందుగ్గాను.. నీటి వినియోగదార్ల సంఘం మన 'వాటర్ రెగ్యులేటరీ కమిషను' వారు యూజర్ ఛార్జీల క్రింద పదివేల రూపాయలకు బిల్లు పంపిండ్రు. ఇంటికింత.. శాల్తీకింతని వేసుకుని అసలు నిప్పు అంటుకోని ఇండ్లవాళ్ళు కూడా ఇంటికింతని వెంటనే జమ చేయండ్రా!”

పచ్చబాబు ఆదరాబాదరాగా బిల్లు పట్టుకొచ్చేసరికి కాలిన మొండిగోడల మధ్య కూల్నాలి జనం హాహాకారాలు చేసి నోళ్ళు తెరిచారు.! ★

అటు రికార్డుల హోరు ఇటు వివాదాల జోరు

ఆదిత్య దినేష్ బాబు

2001 సంవత్సరం క్రికెట్ క్రీడా జగత్తులో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. వ్యక్తిగత రికార్డులు, ఘన విజయాలు దక్కించుకోవడం వంటి సంఘటనలతోపాటు వివాదాలు ముసురుకోవడం వంటి అంశాలుకూడా చోటుచేసుకున్నాయి. వివాదాలకు అతీతంగా ఉండే స్టార్ బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్ బాల్ టాంపరింగ్‌కు పాల్పడినట్లు రిఫరీ తీర్పు చెప్పడం, మ్యాచ్ ఫీజులో కోత విధించడం, పదేపదే ఫిర్యాదులు చేస్తున్నందుకుగాను సెహవాగ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించడం, దానిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు మధ్య తీవ్రస్థాయిలో వివాదం చెలరేగడం వంటి సంఘటనలు ఈ ఏడాదే చోటుచేసుకున్నాయి. ఇంకా ఆశ్చర్యం కలిగించే విషయమేమంటే జట్టు సభ్యులను అదుపులో పెట్టలేకపోతున్నారంటూ గంగూలీని మందలించడం. శ్రీలంకకు చెందిన ముత్తయ్య మురళీధరన్, ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ హేడెన్, విండీస్ మాజీ కెప్టెన్ బ్రయన్ లారా, జింబాబ్వేకు చెందిన ఆండీ ఫ్లవర్ తమ కీర్తికిరీటాలను ఇనుమడింపచేసుకున్నారు. ఇక ఆయా జట్లు సాధించిన విజయాలు, ఎదుర్కొన్న పరాజయాలను ఒకసారి అవలోకనం చేస్తే అన్నిటికన్నా ఆస్ట్రేలియా ఎక్కువ విజయాలను సొంతం చేసుకుంది. ఆ జట్టు ఈ ఏడాది మొత్తం 14 టెస్టులు ఆడింది. స్టీవ్ వా నేతృత్వంలోని ఆ జట్టు ఎనిమిదింటిలో విజయం సాధించగా మూడింటిలో ఓడిపోయింది. మిగిలిన మూడు డ్రాగా ముగిశాయి. శ్రీలంకకు కూడా 2001 బాగా అచ్చివచ్చింది. ఆడిన 13 టెస్ట్‌ల్లో ఎనిమిదింటిలో విజయాలను రుచిచూసింది. మిగిలిన ఐదింటిలో ఓటమి చవిచూసింది. ఏటెస్టూ డ్రా కాకపోవడం గమనార్హం. దక్షిణాఫ్రికా ఆడిన 13 టెస్ట్‌ల్లో ఆరింటిలో గెలుపొందింది. మూడింటిలో ఓడిపోయి నాలుగు డ్రా చేసుకుంది. తరువాత స్థానంలో భారత్ వస్తుంది. గంగూలీ నేతృత్వంలోని భారత జట్టుకు 2001 గెలుపు, ఓటమిలో కలగలుపుగా మిగిలింది. ఆస్ట్రేలియాపై టెస్ట్ సిరీస్ గెలుచుకోవడం రికార్డుగా మారడం భారత జట్టు ఈ ఏడాది సాధించిన ఘన విజయంగా చెప్పుకోవచ్చు. భారత్ ఈ ఏడు 13 టెస్టులు ఆడింది. ఇందులో ఐదింటిలో గెలుపొందింది. ఐదింటిలో పరాజయం ఎదురైంది. మిగిలిన మూడు డ్రా అయ్యాయి. ఇంగ్లండ్ కూడా 13 టెస్ట్‌లు ఆడింది. నాలుగింటిలో గెలుపొందింది. ఏడింటిలో ఓటమి నెదుర్కొంది. రెండు డ్రా అయ్యాయి. జింబాబ్వే 11 టెస్టులు ఆడి నాలిగింటిలో విజయం సాధించింది. మూడు డ్రా అయ్యాయి. పాకిస్తాన్ అతి తక్కువగా ఆరు టెస్టులు మాత్రమే ఆడింది. ఇందులో మూడింటిలో గెలుపొందింది. రెండింటిలో ఓడిపోయింది. న్యూజిలాండ్ ఎనిమిది టెస్టుల్లో మూడింటిలో గెలుపొందింది. ఒక్కదానిలో మాత్రమే ఓడిపోయింది. పరాజయాల పరాభవం అన్నిటికన్నా విండీస్ జట్టుకు ఎక్కువగా ఉంది. అది 11 టెస్టులు ఆడగా ఆరింటిలో ఓటమి చవిచూసింది. రెండింటిలో మాత్రమే గెలుపొందింది. ఇక కొత్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన బంగ్లాదేశ్ ఎనిమిది టెస్టులు ఆడగా ఒక్కదానిలోనూ గెలుపు సొంతం చేసుకోలేకపోయింది. ఏడింటిలో ఓడిపోయింది. ఒక టెస్ట్ డ్రాగా ముగిసింది. ఈ ఏడాది మొత్తం 55 టెస్టులు జరిగాయి. ఈ ఏడాది టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఘనత ఆస్ట్రేలియాదే. ఇంగ్లండ్‌పై ఓవల్‌లో జరిగిన టెస్టులో ఆ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 641 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. ఆ టెస్టులో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ఓటమి చెందింది. ఇక అత్యల్ప స్కోరు చేసిన జట్టు శ్రీలంక. ఇంగ్లండ్‌తో కొలంబోలో జరిగిన టెస్టులో 81 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్‌కు సంబంధించినంతవరకూ గర్వించాల్సిన సంఘటన కొల్‌కతాలో జరిగింది. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో భారత్ ఫాలోఆన్ ఆడుతూ హైదరాబాద్ బ్యాట్స్‌మన్ వి.వి.ఎస్.లక్ష్మణ్ అద్భుతంగా ఆడటంతో రెండవ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 657 పరుగులు చేసింది. ఆ టెస్ట్‌లో ఆసీస్ రెండవ ఇన్నింగ్స్‌లో కుప్పకూలిపోవడంతో భారత్ 171 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఫాలోఆన్ ఆడుతూ 657 పరుగులు చేయడం ప్రపంచ రికార్డు. ఈ ఏడాది తొమ్మిది మంది డబుల్ సెంచరీలు చేశారు. అందులో లక్ష్మణ్ అత్యధికంగా 281 పరుగులు చేయడం విశేషం. విండీస్‌కు చెందిన బ్రయన్ లారా221, గారీ కిర్‌స్టెన్220, హసన్ తిలకరత్నే 204, మాథ్యూ సిన్‌క్లెయిర్ 204, యూసుఫ్ యోహానా203, మాథ్యూ హేడెన్203, మర్వన్ అటపట్టు 201, 201 డబుల్‌సెంచరీలు చేశారు. ఈ ఏడాది కొత్తగా అంతర్జాతీయ క్రికెట్ రంగంలో ప్రవేశించిన ఆరుగురు బ్యాట్స్‌మన్ తమ తొలి టెస్టుల్లోనే సెంచరీలు చేశారు. వీరు తిలన్ సమరవీర(భారత్‌పై కొలంబోలో), న్యూజిలాండ్‌కు చెందిన లౌ విన్సెంట్(ఆస్ట్రేలియాపై పెర్త్‌లో), పాకిస్తాన్‌కు చెందిన తౌఫీక్ ఉమర్(బంగ్లాదేశ్‌పై ముల్తాన్‌లో), బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ అష్రఫుల్(శ్రీలంకపై కొలంబోలో), జింబాబ్వేకు చెందిన హెచ్. మజకద్స(విండీస్‌పై హరారేలో), భారత్‌కు చెందిన వీరేంద్ర సెహవాగ్(దక్షిణాఫ్రికాపై బ్లోమ్‌ఫాంటీన్‌లో). ఆస్ట్రేలియాకు చెందిన హేడెన్ ఈ ఏడాది ఐదు సెంచరీలు చేశాడు. అతడు మొత్తం 1391 పరుగులు చేశాడు. లారా 1,151 పరుగులతో రెండవ స్థానంలో ఉన్నాడు. శ్రీలంకపై జరిగిన మూడు టెస్ట్‌ల్లో లారా ఏకంగా 688 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. శ్రీలంకకు చెందిన జయవర్దనే 1,053 పరుగులతో మూడవ స్థానంలో ఉన్నాడు. గిబ్స్(దక్షిణాఫ్రికా) భారత్‌తో జరిగిన సిరీస్‌లో అఖండంగా రాణించినా ఏడాది చివరిలో ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. ప్రపంచంలో అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా పరిగణింపబడుతున్న జాక్స్ కల్లిస్ 1120 పరుగులు చేశాడు. సచిన్ టెండూల్కర్ 1003 పరుగులు చేశాడు. ఈ ఏడాది 18 మంది రెండు ఇన్నింగ్స్‌ల్లో డకౌట్ అయ్యారు. అందులో భారత్‌కు చెందిన ఆశిష్ నెహ్రా కూడా ఉన్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఐదుగురు బ్యాట్స్‌మన్ సెంచరీలు చేశారు. బంగ్లాదేశ్‌పై జరిగిన టెస్ట్‌లో జయవర్దనే 81 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఏడాది ఇదే ఫాస్టెస్ట్ సెంచరీగా నమోదైంది. తొమ్మిదవ నంబర్ బ్యాట్స్‌మన్‌గా క్రీజ్ వద్దకు వచ్చిన షాన్ పొల్లాక్ సెంచరీ చేశాడు. జాక్స్ కల్లిస్ ఒక్కసారి కూడా అవుట్ కాకుండా మూడు టెస్టుల్లో 388 పరుగులు చేశాడు. హర్భజన్‌సింగ్ ఆసీస్‌తో చెన్నయ్‌లో జరిగిన టెస్ట్‌లో 84 పరుగులిచ్చి ఎనిమిది వికెట్లు తీసుకున్నాడు. ఇదే ఈ సంవత్సరపు అత్యుత్తమ బౌలింగ్ ఫిగర్‌గా నమోదైంది. మురళీధరన్ ఈ ఏడాది 12 టెస్టుల్లో 80 వికెట్లు తీసుకున్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ 14 టెస్ట్‌ల్లో 68 వికెట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. హర్భజన్ సింగ్ 12 టెస్టుల్లో 60 వికెట్లు తీసుకున్నాడు. వికెట్‌కీపర్లలో అగ్రస్థానం ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు దక్కింది. 57 మందిని వికెట్ల వెనుక అవుట్ చేశాడు. ★



కామన్‌వెల్త్

బి.ఎస్.రాములు

(గత వారం తరువాయి)



నెలానెలా సగం జీతం ఆమెకు పంపడం యాడాదికే విసుగచ్చింది. కాని కాలం వెనుకకు రాదు గదా! విజయలక్ష్మి సంపాదన మీద, ఖర్చుల మీద పెత్తనం మొదలు పెట్టిండు. ఆమె ముందే దెబ్బదిన్న మనిషి, అనుమానంగ జూసింది. అతడచ్చే యాల్లకు ఎవరింటికో పనున్నట్టు రాత్రయ్యేదాక పోయేది. చన్నీల్ల స్నానాలు మొదలు పెట్టింది. తనకు తన పిల్లలు, వారి భవిష్యత్తే ముఖ్యం తనను తాను అదుపులో పెట్టుకున్నది.

దొంగకు తేలుకుట్టినట్టు రాజేశ్వర్ ఎవరికి చెప్పుకోలే. మొదటి భార్య సాధనకు నెలనెల పంపడం ఎందుకన్న కసితో ఉద్యోగానికి రాజీనామా చేసిండు. నెలనెల పంపుడు బందు చేసిండు. ఆమె మల్లా కోర్టుకు పోయినంక చూస్తతియ్యి అని ఊరుకున్నడు.

ఆమె మా శారదను ఆశ్రయించింది. అప్పటికి ఆమెకు మొగున్ని యిచ్చిపెట్టినంక తల్లిగారింటికాడ ఎంత సుఖంగా ఉన్నదో గౌరవం ఉంటదో అర్థమై పోయింది. తల్లిగారోల్లను చూసుకొని గర్వానికి పోతే జీవితం ఎంత నరకమైపోయే అని బాధపడ్తున్నది. మా శారదతోని చెప్పుకొని గోడుగోడున ఏడ్చింది. ఎంతైనా ఆమె మా శారదకు తమ్ముని భార్యేనాయె. పానంగొట్టుకున్నది. కొన్నొద్దులు మా యింట్లనే ఉండుమన్నది. తమ్మునితోని మాట్లాడ్తనన్నది. ఇక్కన్నే కిరాయికి తీసికొని ఉండు.. పిల్లలను ఇక్కన్నే నదివియ్యి. తల్లిగారోల్లయినా వాల్ల మీద ఆధారపడనంతవరకే మంచిగా చూస్తరు అని సముదాయించింది. బతుకే గిట్ల వుంటదని తెల్సుంటే మావోల్లు ఎక్కిచ్చినకొద్ది ఎక్కి విడాకుల కాడికి పోకపోదు అని కన్నీరు పెట్టింది. మా శారద గూడా తమ్ముని బతుకును, మరదలు బతుకును తలుచుకొని కన్నీరు పెట్టింది.

ఓ రోజు మా శారద మరుదలు సాధన తోని వంటలు చేయించి తమ్మున్ని బోయినానికి పిల్సింది. సాధన సాటుకుండి పోయింది. రాజేశ్వర్ వంట సూపరున్నదని లొట్టలేసుకుంట తిన్నడు. వాల్లనిద్దర్ని యింట్ల వుంచి మా శారద మేం సిన్మాకని బయలెల్లినం.

అట్ల మల్ల మంచి మాట కల్సింది. ఇపుడు సాధన మా యింటి దగ్గర్నే కిరాయికుండి పిల్లలను చదివిస్తంది. రాజేశ్వర్ ఆమె యింటికి తాపకోసారి వచ్చి పోతున్నడు.

"బాబాయి ఈ మధ్య ఇంటికస్తలేవేంది! అమ్మ నిన్ను ఊకే యాది జేస్తంది." అంటూ విజయలక్ష్మి చిన్న కూతురు రాజేశ్వర్‌నడిగే సరికి మనుసున పట్టలేదు.

రాజేశ్వర్ ఎల్లాకర్‌ను కల్సిండు. మీరన్న దాన్లో పాయింటున్నదన్నడు. మొత్తానికి మల్లా ఎల్లాకర్‌ను ప్రసన్నం చేసుకున్నడు రాజేశ్వర్. గీతా కారుడిలా అన్నిటికి నేనున్న అని ఎల్లాకర్ అభయమిచ్చిండు. ఎల్లాకర్ నన్నడిగిండు, శారదనడిగిండు. ఈ విషయాలల్ల మాకేం అనుభవం వుందని? ఇలాంటి సంఘటనలు వినుడు, చూసుడు ఇదే మొదటిసారి. మా శారద చిన్నమ్మ లలితది సెటిలైపోయిన సమస్య. ఇదేమో తిరగపెట్టిన సమస్య. ఏం సమజు గాలే.

"అరె వెంకులూ! నాగ్గాడ ఏం తోస్తలేదు. అంత మనమంచికే అనుకోవాలే. విడిపోయిన బార్యాభర్తలు మల్ల కల్సుకున్నరు. వాల్లకు ఈనడుమ ఎన్నో అనుభవాలచ్చినై గనుక ఇకనుంచి ఎంతో అన్యోన్యంగ ఉంటరు. శారదా! మరి మీ మరుదలు విజయలక్ష్మి సంబంధాన్ని సూసి సూడనట్టుంటే ఏ లొల్లి లేదు. అందరు మంచిగనే కామన్‌వెల్త్ దేశాల తీరు కల్సి ఉండచ్చు" మల్లీ ఎల్లాకరే అన్నాడు.

"శారదా! బ్రిటిష్ పాలన నుండి స్వతంత్ర పొందిన దేశాలు కల్సి పెట్టుకున్న సంఘమే 'కామన్‌వెల్త్', బ్రిటీషోల్లు పోయినా వాల్లిచ్చిన సంస్కారం పోలేదు. వాల్లిచ్చిన సంబంధాలూ పోగొట్టుకోదల్చుకోలేదు. అట్లా కామన్‌వెల్త్ దేశాల కూటమి ఏర్పడింది. అట్లనే ఈ గ్లోబలైజేషన్, పితృస్వామికం తెచ్చే మార్పులు, సంస్కారం, సంబంధాలు గూడా అనివార్యంగానే కొనసాగుతాయి. పితృస్వామ్య వ్యవస్థున్నంత కాలం శుక్రనీతి పద్ధతిలో ఈ సర్దుబాట్లు తప్పయి. శారదా!" ఎల్లాకర్ ఏం చెప్పినా హేతుబద్ధంగనే కనవడ్తది.

రెండేండ్లు అట్ల అంత మంచిగనే సాగింది. చిన్న చిన్న వ్యాపారాలు, ఉద్యోగాలు చేసి రాజేశ్వర్‌కు విసుగచ్చింది. కంప్యూటర్ నేర్చుకొని ఉద్యోగం వెతుక్కుంట అమెరికాల పడ్డడు. నెలనెలా డబ్బులు పంపుతున్నడు. వాటిని కుటుంబాన్ని సంరక్షించే బాధ్యత రాజేశ్వర్ ఎల్లాకర్ మీదనే పెట్టిండు. యాడాదిన్నరకు ఇండియా వచ్చిన రాజేశ్వర్ డర్టీ ఇండియా, డర్టీ ఇండియన్స్ అని తిట్టుడు మొదలు పెట్టిండు. స్నేహితులందరికి ఓరోజు మంచి బోయినాలు పెట్టిండు. రాజేశ్వర్ ఇండియాకచ్చేసరికి విజయలక్ష్మి కొడుకు బీటెక్ ఫైనల్‌కచ్చిండు. చిన్నది బియస్సీ కంప్యూటర్ చేస్తున్నది. ఎల్లాకర్ కూతురు ఎంసెట్ల ఫ్రీసీటు కొట్టింది. సాధనకు పుట్టిన పిల్లలు టెంతు .యింటర్ కచ్చిన్రు. వాల్లు ఇండియాల్నే చదువుతున్నా వాల్ల ఆలోచనలన్ని అమెరికా సుట్టే తిరుగుతున్నె, గ్లోబలైజేషన్‌ను, అమెరికాను అంత ద్వేషించిన రాజేశ్వర్ ఇట్ల మారిండేందని ఆశ్చర్యమనిపించింది. ఎల్లాకర్‌కు అదేమి విచిత్రమనిపించలేదు.

"అరే వెంకులూ! ఇన్ల ఆశ్చర్యం ఏమున్నది? ద్వేషించడం అనేది కోరుకోవడం యొక్క వ్యతిరేక రూపంరా! నువ్వు బాగా దేన్నయినా ద్వేషిస్తున్నవంటే దాన్ని మరో తీరుగా నువు కోరుకుంటున్నవని అర్థం. ద్రాక్ష పండ్లు అందనపుడు పుల్లన అని ద్వేషిస్తరు. అందితే తింటరు. అక్రమ సంబంధాలు గూడా గంతే. వాల్లు ఎంత ద్వేషిస్తున్నరో వాల్లల అన్న పడ్తమేమో అనే ఆ కోరిక వల్ల కలిగే భయం గంత ఉన్నదని అర్థం. ద్వేషించేదే స్వీకరించడం అనివార్యమైనపుడు అదే జీవితంలో భాగమైనపుడు ప్రేమించడం అలవాటైతది. మంది ముద్ది కడుగుమంటె నీకెంత కోపం వస్తది కాని తల్లి తప్పది కనక కడుగతది, ప్రేమిస్తది. అధికారాన్ని ఎందరో ద్వేషిస్తరు. అది అందివస్తే ఊకుంటరా! దాన్నే ప్రేమిస్తరు. అలవాటు పడతరు. ఇదిలోక సహజం. రాజేశ్వర్ గూడ అంతేరా!" అని జగవద్గీత బోధించిండు ఎల్లాకర్.

రాజేశ్వర్ కొద్ది రోజులుండి మల్ల అమెరికా

పోయిందు. పోయిపోయి రాజేశ్వర్ సంపాదన ఎల్లాకర్ సంసారానికే ఎసరు తెచ్చింది. ఎల్లాకర్ భార్య రాగరాణి గులుగుడు మొదలు పెట్టింది. మనం యిక్కడ యాదాదంత కష్టపడ్డ సంపాదన రాజేశ్వర్ సంపాదనలో నెల జీతంల సగం గాదు. నువుగూడ పాస్‌పోర్ట్ తీయ్యి, వీసా సంపాయించు" అని ఉప్పిచ్చుడు మొదలు పెట్టింది. ఎల్లాకర్ కూతురు రమ్య అవన్ని వింటనే ఉన్నది. తల్లీ బిడ్డల ఆశలేంటియో అర్ధమయితనే ఉన్నయి. తన ఇల్లు జాగలు మొత్తం అమ్ముకున్నా బిడ్డకు అమెరికా సంబంధం చూడలేదు.

అంతదాకా గ్లోబలైజేషనును, అమెరికాను సమర్ధించిన ఎల్లాకర్ ఒక్కసారిగ తిరగవడ్డడు. "వాల్లకు చరిత్రలేదు. సంస్కృతి లేదు. రెడ్ ఇండియన్స్ అని పిలిచిన అక్కడి స్థానిక జాతులను, కోట్లాది మందిని ఊచకోత కోసి ఖండాలకు ఖండాలే ఆక్రమించుకున్న రక్త పిపాసులు. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా, ఆసియా ఖండాలను మన రాష్ట్రమంత జనాభా లేనోల్లు ఆక్రమించుకొన్నరు. ఆసియాకా పీడవోయినా ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా ఖండాలు విముక్తం కాలేదు. చరిత్రను వక్రీకరించిన అధికార మదాందులు, యుద్ధ వ్యాపారులు, ఉత్తపేకార్‌గాల్లు. అమెరికాయే ఆర్థిక సంక్షోభంల నిండకూరుకుపోయింది. అక్కడికి మనం పోయేదేంది? అది కర్ర పెత్తనంతోని, కరెన్సీ పెత్తనం తోటి, ఆయుధ బలంతోటి నెగ్గుకస్తంది. డాలర్‌తో జరిగే మారకవిలువల అవకతవకలతోని అది బతుకుతాంది. మన రూపాయితోని డాలర్ నిజమైన విలువ అయిదు రూపాయలకన్న ఎక్కోలేదు. మన గవర్నమెంట్‌కు చాతగాక చచ్చుదద్దమ్మయి డాలర్‌కు నలభయి అయిదు, యాభయి రూపాయల దాకా రూపాయి విలువ దించుకూసున్నది. నీకు తెల్సా! స్వాతంత్రం వచ్చినప్పుడు మన రూపాయి బ్రిటిష్ పౌండు, అమెరికా డాలర్ కన్న కొంచెం ఎక్కువే ఉండె. మన రూపాయి విలువను దించి నాశనం జేసింది మనోల్లే." ఇట్లా తిట్టిన తిట్టు తిట్టకుండ తిట్టిండు ఎల్లాకర్.

యాదాది తిరుగకముందే రాజేశ్వర్ విజయలక్ష్మి కొడుకు నవనీత్‌ను అమెరికా పిలిపించుకున్నడు. నవనీత్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నడు. వాడికి మా శారద, సాధన, విజయలక్ష్మి కల్సి సంబంధాలు జూడదీస్తున్నరు. ఎల్లాకర్ ఎందుకో మా యింటికచ్చుడు, ఫోన్లు జేసుడు బంద్ జేసిండు. వాల్లింట్ల ఏం లొల్లి అయిందో తెలవనిస్తలేదు.

నవనీత్ అమెరికా పోయినంక ఏమైందో గాని సాధన, విజయలక్ష్మి ఒక్కింట్లకు మారిన్రు. విజయలక్ష్మి సిటికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నది. తర్వాత అందరు హైద్రాబాద్ షిఫ్టయి ఒకటే అపార్టుమెంట్ల ఉంటున్నరు.

ప్రతి చిన్నదానికి మా మీద ఆధారపడ్డోల్లిపుడు స్వంతంగా బతుకుతున్నరు. ఏదో పనికో, పైసల అవసరానికో మేమే వాల్ల మీద ఆధారపడడు మొదలైంది. ఎల్లాకర్ భార్య రాగరాణి ఒక్కతే పోయి సాధనను, విజయలక్ష్మిని కల్సి రెండు రోజులక్కన్నే ఉన్నది. తెల్సిన పిల్లను చేసుకోవాలె. దూరపు పిల్ల ఎట్లుంటదో ఎవలకెరుక అని తను చెప్పదల్చుకున్నదంత చెప్పింది. సాధన, విజయలక్ష్మి రాజేశ్వర్‌తో ఫోన్‌ల మాట్లాడిన్రు. కొడుకు నవనీత్‌ను అభిప్రాయమడిగిన్రు. ఎల్లాకర్ కూతురు రమ్య కండ్లముంగిట పెరిగిన పిల్ల. ఇంజనీరింగ్ గూడ చేసింది. ఇద్దరూ ఉద్యోగాలు చేసుకొని బతుకుతరు. కట్నందే మున్నది. పిల్ల యాదదిల అంతకు డబల్ సంపాయిస్తది అని చర్చించుకున్నరు. పిల్లను ఖాయం చేసుకున్నంక ఎల్లాకర్ మల్ల మాటలు కలిపిండు. వాని స్వార్ధం వానిది.

నవనీత్‌కు పెండ్లి కుదిరినంక రాజేశ్వర్‌ను డాడీ అని ఫోన్లో పిలవడానికి ఎవలకు అభ్యంతరాలు లేకుంటైనై. రాజేశ్వర్, విజయలక్ష్మి కల్సి పెండ్లి కొడుకు తల్లిదండ్రులైన్రు. సాధన తన సొంత కొడుకు పెండ్లి తీరే హడావిడి పడిపోయింది. ఎల్లాకర్ కండ్లల్ల నీల్లు తిరిగినై.

"వెంకులూ! ఇవి కన్నీల్లు గాదురా! ఆనంద భాష్పాలు. నేను అమెరికా సంబంధం కలలో నన్న ఊహిస్తునా! నవనీత్ అమెరికా పోతడని ఎవలమన్న కలగన్నమా! ఆ తాగుబోతు పోషెందర్ బతుకుంటే నవనీత్ టీచరన్న అవుతుండెనంటవా! ఆ దెబ్బలకు విజయలక్ష్మి ఎపుడో సచ్చిపోవు. నవనీత్ ఇంటర్ ఫెయిలయి ఏగి తిరుగు. ఏమంటవురా! అని అడిగిండు ఎల్లాకర్. ఇంత సంతోషంలో గూడా వాడు తన తర్క దృష్టి, సత్య దృష్టి పోనిచ్చుకోలేదేందని ఆశ్చర్యం కలిగింది నాకు.

"చేసిన మేలు ఎప్పటికీ వృధా పోదురా. కాస్త ముందు వెనక గంతే నీ మంచితనమే నీకు మేలు జేసిందిరా" అని ప్రశంసించిన.

పెండ్లయినంక ఇరవై రోజులకే నవనీత్ ఎల్లాకర్ బిడ్డ రమ్య, రాజేశ్వర్ అమెరికా ప్రయాణమైన్రు. అఘమేఘాలమీద రమ్యకు వీసా తీసుకచ్చిండు నవనీత్.

ఫ్లయిట్ ఎక్కేదాక వెంటవుండి అందరం కల్సి సాగనంపినం.



రాత్రి యింటికచ్చినంక నా పిల్లల భవిష్యత్తు మీద రంధి ఎక్కోయింది. ఆలోచనల్ల పడ్డ.

"బోయినానికి రమ్మంటే ఈన్నే ఉన్నవేందిరా" అంట వచ్చిండు ఎల్లాకర్.

"ఎందిర గంత తీర్ఘంగా ఆలోచిన్తున్నవు. శారద మన పిల్లలకెట్లయితదో అని అన్నందుకు రంది పెట్టుకున్నవా? అన్ని మనం ఊహించినట్టు జరుగయి. అట్ల జరుగుతే అది మానవుల దశలనే ఉండుంటిమి మనం. ఎందుకంటే మన ఊహ మన అనుభవాలను మించి ముందుకు సాగలేదుగదా" అన్నడు ఎల్లాకర్.

"అది గాదురా! విజయలక్ష్మి సాధన సొంత అక్క చెల్లెండ్ల తీరు ఎంత మంచిగ కల్సిపోయిన్రు. చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉన్నదిరా" అని విషయం మార్చిన.

ఎల్లాకర్ గీతాకారుడిలా ఫోజుపెట్టి అన్నడు.

అరేయి వాల్లు కామన్‌వెల్త్ దేశాల వంటి వాల్లురా! వాల్లు కల్సే ఉంటరు. దోపిడి చేసే అమెరికా, చేయబడే ఇండియా గూడ ఇప్పటితీరు రేపుగూడ వీల్ల తీరే కల్సి ఉంటరు. అట్ల కల్సి వుండుటానికి ఎప్పటి అవసరాలు అప్పటికి పుట్టుకస్తనే ఉంటయిరా వీల్లకు పుట్టుకచ్చినట్టు"

"నా బాధ అది కాదురా! మేధో వలస గురించి నా బాధ" అంటూ గునిగిన.

"అరె వెంకులూ! అందని ద్రాక్ష పండ్లు పుల్లన అని థీరీ చేయకురా. మేధో వలస సాగితేంది? వాల్లు సరుకులు ఎగుమతి చేస్తే మనం మనుషులను ఎగుమతి చేస్తున్నం. సరుకుల కన్న మనుషులే గొప్ప గదా! యూరపు అమెరికాల సంపదంతా ప్రపంచ మానవాలి కామన్‌వెల్త్‌రా! నాలుగు వందలేండ్లు ఆసియా, ఆఫ్రికా దేశాలను దోచి ఎదిగిన సొమ్మురా అది. రామ్మనోహర్ లోహియా చెప్పింది. చదువురా. రెడ్ ఇండియన్స్ నుండి గుంజుకున్న అమెరికా యూరోపోల్ల గుత్త సొమ్మా ఏందిర! అది మనందరిది. ఆస్ట్రేలియా కూడా మనందరిది. వాల్ల తీరు మనం గూడ అక్కడికి వలస పోతేనే అవి మనవైతయి. అన్ని జెప్పిండుగనని రామ్మనోహర్ లోహియా ఈ దేశంలోని ఓసీల సంపదంతా వేల ఏండ్ల బీసీల కామన్‌వెల్త్ అని మాత్రం చెప్పలేదు. అరె వెంకులూ! నీ పిచ్చిగాని సరుకుల గ్లోబలైజేషన్ అంటే ఏందిరా? సరుకుల గ్లోబలైజేషన్ అంటే శ్రమశక్తి గ్లోబలైజేషన్‌రా! శ్రమశక్తి గ్లోబలైజైనంక శ్రామికుల గ్లోబలైజేషన్ ఎంతసేపురా? సరుకులను గ్లోబలైజ్ చేసినంక మనుషులు గ్లోబలైజ్ కాకుంట ఉంటార్రా? అది ఎట్లనో ఒకట్ల విశ్వమానవ కుటుంబానికి దారి దీయక తప్పది" అన్నడు ఎల్లాకర్.

నాకు నోట్లెమాట రాలేదు. వాని బిడ్డ రమ్య, అల్లుడు అమెరికాకు పోతేగాదు గని వాని అభిప్రాయాలన్ని మారుతున్నయి. ఈ మాట వానితో అంటే "అందని ద్రాక్ష పండ్లు పుల్లన అని థీరీ చేయకురా" అని తిడుతడని నోరు మూసుకున్న.

"పద మన కోసం ఆడోల్లు తినకుంట ఎదిరి చూస్తరు" అని బోయినానికి బయల్దేరిన.

(వరంగల్‌లో జరిగిన తెలంగాణా సాంస్కృతిక సభలో వీడ్కోలు తీసుకుంటు "రాములూ, కాలువ మల్లయ్య, ప్రతాప్‌రెడ్డి మీరు తెలంగాణా భాషల్నే రాయిన్రి, భాషపోతే సంస్కృతి లేదు. ఏదీ లేదు. మన భాషను కాపాడున్రి" అని కంటతడితో అర్ధంగా కోరిన కాళోజీ గారికి ప్రేమతో)

సమాప్తం

సందేశాత్మక నాటకాలు

ప్రజలను వేధించే ప్రధాన సమస్యలను ఇతివృత్తంగా తీసుకొని నాటకాలు రాస్తున్న అతి కొద్దిమందిలో విజయభాస్కర్ ఒకరు. వీరి నాటకాలు ప్రజాదరణతోపాటు పలు అవార్డులను కూడా గెలుచుకున్నాయి. విజయవంతంగా ప్రదర్శించబడిన విజయభాస్కర్ రాసిన ఆరు నాటకాలను విశాలాంధ్రవారు ఒక సంపుటిగా వెలువరించారు. ఈ సంపుటిలో హత్యా రాజకీయాలు, ఫ్యాక్షనిజంతో పాటు డబ్బు, కుటుంబ సంబంధాలను ఎలా విచ్ఛిన్నం చేస్తుందో వివరించే నాటకాలు వున్నాయి.

హత్యా రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించే అవినీతిపరుల అరాచకాలను, దుర్మార్గాలను చిత్రీకరించిన నాటకం "కాలకూటం". ఈ దుర్మార్గాలను కొనసాగనివ్వద్దనీ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలనే హెచ్చరికతో ఈ నాటకం ముగుస్తుంది.

అధికార దుర్వినియోగంతో డబ్బు సంపాదించి విలాస జీవితం గడుపుతున్న మన్మధరావునుండి డబ్బు సంపాదించడానికి ఇంట్లో వాళ్ళు, ఆశ్రితులు ఇలాంటి కుయుక్తులు పన్నుతారో ఈ నాటిక వివరిస్తుంది. ఇంట్లో భార్య, కొడుకు, కూతురు, చేరదీసిన బావమరిది, ఆశ్రితుడైన లాయర్, నమ్మించిన ప్రియురాలు అందరూ డబ్బు మనుషులేనని తెలుకుకొని వాళ్లను 'ఋత్విక్' నాటకంలో కనిపిస్తుంది. నుంచి అన్నగారు డబ్బు దాన్ని పెంపుచేస్తూ ఆస్తంతా చూస్తుంటే, ఆ డబ్బు స్వంతం భార్యా, కొడుకు, మామ అందర్నీ వారు పన్నిన కుట్రను భగ్నం చచ్చిపోతాడు. భాగ్యవంతులం నీతివంతులం కావడం మన నాటిక ముగుస్తుంది. ఈ రెండు అనుబంధాలను కూడా వదిలేసి ప్రవర్తిస్తారో తెలుపుతాయి. డబ్బు సంబంధాలను కూడా ఎలా నాటకాలు వివరిస్తాయి.

రాయలసీమలో దళితులను, బలహీన వర్గాలవారిని మీదకు ఒకరు వాళ్ళను ఉసిగొల్పి సృష్టిస్తున్నారు. ఫ్యాక్షనిజం అన్న చావడమో ఒక్కటే మార్గం. వాళ్ళ ఒక 'పులి స్వారీ'లాంటిది.



విజయభాస్కర్ నాటకాలు
సోల్ డిస్ట్రిబ్యూటర్స్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్;
వెల : రూ. 100: పేజీలు: 268

అడ్డుకోబోయి కన్ను మూయడం 'కించిత్ భోగం' నాటకంలో దుబాయ్ పంపిస్తుంటే తమ్ముడు మాధవరావు అన్నగారికి అవ్వగించాలని చేసుకొని తాము సుఖపడాలని చూసే చంపడానికి సిద్ధపడతాడు. చివరకు చేయడానికి మాధవరావు విషం తాగి కావడం మన చేతుల్లో లేదు కాని చేతుల్లోనే వుంది అనే సందేశంతో ఈ నాటకాలు డబ్బుకోసం ఆత్మీయులను, ఎంత పాశవికంగా మనుషులు మానవ సంబంధాలనే కాదు కుటుంబ నాశనం చేస్తాయెూ ఈ రెండు

ఫ్యాక్షనిజం పేరిట నాయకులు అనుచరులుగా చేసుకొని ఒకరి హత్యా రాజకీయాలతో కల్లోలం దానికి ముగింపులేదు. చంపడమో, అనుచరుల పనికూడా అంతే. అది ఎఫ్యాక్షనిజానికి, ఫ్యాక్షనిస్టుల ఆధిపత్య పోరాటంలో తలలు నరుక్కుంటున్న అనుచరవర్గానికి 'పులుస్వారీ' నాటకం కళ్ళు తెరిపిస్తుంది. బలహీన వర్గాల్లో ముఠా నాయకుల మోచేతి నీళ్ళు తాగుతూ కొందరూ, ఫ్యాక్షనిస్టుల కాళ్ళ దగ్గర కూర్చొని కొందరూ ఉన్నంత కాలం ఎంతమంది అంబేద్కర్‌లు పుట్టినా వాళ్ళ బతుకులు బాగుపడవు. రాజ్యం కోసం, అధికారం కోసం వాళ్ళు చేస్తున్న నరమేధంలో ఆహుతవుతున్నదీ దళితులే. అందుకే దళితులు మేల్కొని పెత్తందార్ల, పాళెగాళ్ల ఆటలు కట్టించాలనే సందేశాన్ని ఈ నాటిక కలుగజేస్తుంది. ఈ రెండు నాటకాలు ఫ్యాక్షనిజాన్ని నిర్మూలించడానికి, ప్రజలలో చైతన్యం రావాలని అభిలషించే సందేశాత్మక నాటకాలు. ప్రజలను వర్గాల పేరిట, కులాల పేరిట అణచివేసి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చేసే ప్రయత్నంలో వారిని నిరక్షరాస్యులుగా, మూఢ విశ్వాసులుగా తయారుచేసే పాలకవర్గం కుయుక్తులను, అధికారం కోసం జరిపే అంతఃపుర కుట్రలు, కుటిన రాజకీయాలను 'హిరణ్య గర్భ' నాటకం ప్రతిబింబిస్తుంది. మన దేశ పరిస్థితులను, రాజకీయాలను వ్యంగ్యంగా తీర్చిదిద్దడం ఈ నాటకంలో కనిపిస్తుంది.

ఆసక్తికరమైన కథాకథనంతో, పదునైన సంభాషణలతో వున్న నాటకాలు తర్వాత ఏం జరుగుతుందోనన్న ఉత్సుకతను కలుగజేస్తాయి. ఎక్కడికక్కడ పదునైన సంభాషణలతో వున్న ఈ నాటకాలు ప్రేక్షకుల్ని తప్పకుండా చప్పట్లు కొట్టిస్తాయి. చాలా వరకు ఈ సంభాషణలు రచయితలోని ఆదర్శవాదాన్ని ప్రతిబింబింపచేస్తాయి. ఇందులో వున్న అన్ని నాటకాల కంటే "హిరణ్య గర్భ" నాటకం వేయడం కొంచెం కష్టమే. సన్నివేశాలకంటే సంభాషణల పరంగానే కొనసాగిన ఈ నాటకంలో లెక్కలేనన్ని పాత్రలు కూడా వుండటం వల్ల ప్రేక్షలుడు కొంత అయోమయానికి గురికాక తప్పదు. పాత్రధారుల ఎంపిక మీదే ఈ ప్రదర్శన విజయం ఆధారపడి వుంది. ప్రదర్శన కంటే చదువుకోవడానికి అనువుగా వుంటుంది ఈ నాటకం. ఈ నాటకాలన్నీ చివరకు ప్రధాన పాత్ర ఇచ్చే సందేశంతో లేదా తెరవెనుక వ్యాఖ్యానంతో ముగియడం వల్ల వాటన్నింటినీ సందేశాత్మక నాటకాలుగా చెప్పవచ్చు.

- కె.పి. అశోక్ కుమార్

స్వీకారం

కలాలు-సంకలనాల్లో జరిగిన కవిత్వ చర్చ ఒక కీలకమైన సందర్భంలో ప్రారంభమైంది. విప్లవ కవిత్వం తగ్గు ముఖం పట్టి అప్పుడప్పుడే గుర్తింపు చైతన్యం మొలకెత్తుతున్న దశ అది. అప్పటికే తెలుగు సాహిత్యంలో యుగ కర్తృత్వాల విగ్రహ విధ్వంసం మొదలవుతోంది. పాత వస్తువును సహించలేని కొత్త వస్తువులకూ, పాత నిర్మాణ చట్రాళ్లను ఛేధిస్తున్న కొత్త వ్యక్తీకరణ ప్రయోగాలకు పునాది ఏర్పడుతున్న వేళ.

సంకలనం: టి.ఎల్.కాంతారావు; వెల : రూ. 50/-;
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు; నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్

ప్రజాస్వామ్య ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజలకొక ఓటు అనే సార్వభౌమత్వం ద్వారా పరిపాలనకు ప్రభుత్వాలు ఏర్పరచుకుంటాము. రాజ్యాంగ నిర్మాతలు ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టానికి ప్రాధాన్యాన్ని ఇచ్చారు.



రచన : చొల్లేటి ప్రభాకర్, **వెల :** రూ. 15/-;
ప్రతులకు : బి.ఆర్.అంబేద్కర్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ, లోయర్‌టాంక్‌బండ్, హైదరాబాద్



ఈనాటి కవిత్వానికి రెండు దశలు స్పష్టంగా వున్నాయి. మొదటి దశ సామాజిక విషాద వాస్తవికతను వర్ణించడం, రెండోది ఈ పరిస్థితి మారడానికి తగిన పరిష్కార సూత్రాలను అందించడం. మొదటి దశ హృదయ స్పందనకు ప్రతిఫలంగా వచ్చేది. రెండోదశ ఆలోచన అధ్యయనం సిద్ధాంత వివేచన మొదలైన వాటి ద్వారా సాధించుకునేది.

రచన:చలపాక ప్రకాష్, వెల:రూ.20, **ప్రతులకు:** సి.హెచ్.కృష్ణప్రియ, 1-4/3-36, సంజయ్‌గాంధీ కాలనీ, విద్యాధరపురం, విజయవాడ - 12; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు; మనీషా పబ్లికేషన్స్, విజయవాడ